క్లుప్తంగా

పోలింగ్‌ను విజయవంతం చేయాలి



నారాయణపేట: ఈనెల 13న జరిగే పార్లమెంట్ నియోజకవర్గాల పోలింగ్ ను విజయవంతం చేయాలని జిల్లా జనరల్ అబ్జర్వర్ షవాంగ్ గ్యాచో బూటియా అన్నారు. గురువారం నారాయణపేటలోని 147, 151 పోలింగ్ కేంద్రాలను వ్యయ పరిశీలకులు వరుణ్ రంగ స్వామి తో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్ సిబ్బంది వివరాలు వసతులు తదితర ఏర్పాట్లపై పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రానా ప్రతాప్, సిబ్బందిపాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మాగనూర్: మండలంలోని అమ్మపల్లి బీఆర్ఎస్ గ్రామ మాజీ సర్పంచ్ పద్మమ్మనర్సింహులు తండ్రి అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఉదయం విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గ్రామానికి చేరుకుని పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం బాధితకుటుంబానికి పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి, మహిపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఈశ్వర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కురిసిన వర్షం



అమరచింత: పట్టణంలోని పలు వార్డులలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి వర్షపునీరు నిలిచిపోవడంతో ఆయా కాలనీల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఆయా వార్డులలో కొత్తగా సీసీ రహదారులను నిర్మించి, ఇరువైపుల మట్టిని వేయకపోవడంతో వర్షపు నీరు ముందుకు వెళ్లలేక నిలిచిపోతున్నదని కాలనీ ప్రజలు తెలిపారు. అధికారులు స్పందించి వర్షపు నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇద్దరికి గాయాలు

అమరచింత: బైక్ అదుపుతప్పి కిందపడడంతో ఇద్దరికి గాయాలైన ఘటన గురువారం పట్టణ శివారులో చోటుచేసుకుంది. మండలంలోని నాగల్‌కడ్మూర్‌కు చెందిన కుమ్మరి నారాయణ, రాఘవేందర్‌రెడ్డి బైక్‌పై ఆత్మకూర్‌కు వెళ్లి పనులు ముగించుకుని స్వగ్రామానికి తిరిగి బయలుదేరారు. పట్టణ శివారులోని ప్రకాశ్ వ్యవసాయ పొలం వద్ద బైక్ అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. గాయలపాలైన ఇరువురిని ఆత్మకూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా మెరుగైన చికిత్సకోసం వనపర్తి జిల్లా ఆస్పత్రికి తరలించారు.

బ్రేకులు ఫెయిల్: జీపు బోల్తా

నవాబుపేట: జిల్లా కేంద్రం నుంచి నవాబుపేటకు ప్రయాణికులతో వస్తున్న ప్రైవేట్ జీపు గురువారం మైసమ్మ అడవిలో మలుపుల చెంత అదుపు తప్పి బోల్తాపడింది. ఘటనలో జీపులో ప్రయాణిస్తున్న డ్రైవర్‌తో పాటు నలుగురు స్వల్పంగా గాయపడ్డారు. కాగా అటుగా వెళ్తున్నవారు గమనించి 108కు సమాచారం ఇచ్చారు. దీంతో బాధితులను చికిత్స కోసం జిల్లా ఆస్పత్రికి తరలించారు. కాగా జీపు బ్రేకులు ఫెయిల్ కావటంతో మలుపుల చెంత కరెంటు సంభాన్ని ఢీకొట్టిందని.. అడవిలోపలి వైపు బోల్తా పడిందని తెలిసింది. కాగా ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

వేడుకలకు సర్వం సిద్ధం

• నేడు బసవజయంతి



బసవేశ్వర మూలవిరాట్



వేడుకలకు ముస్తాబైన బసవేశ్వర ఆలయం

నారాయణపేట రూరల్: బసవజయంతి, అక్షయ తృతీయ వేడుకలకు పట్టణం సిద్ధమైంది. స్థానిక సరాఫ్‌బజార్‌లో దేవాదాయశాఖ పరిధిలోని శ్రీ బసవేశ్వర ఆలయానికి సున్నం వేయించి, విద్యుత్ దీప అలంకరణలతో అందంగా ముస్తాబు చేశారు. శుక్రవారం ఉదయం 7:గంటలకు స్వామివారికి మహా రుద్రాభిషేకం, బిల్వార్చన, మహామంగళహారతి, అలంకరణ, అష్టోత్తర నామావళి, అలంకారపంక్తి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. 9:30 గంటలకు పతాకావిష్కరణ, 11గంటలకు డోలారోహణం, సాయంత్రం 5:30గంటలకు కాడెద్దుల ఊరేగింపు ఉంటుంది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి కృపకు పాత్రులు కావాలని ఆలయ దర్మకర్త బుస్సయ్యస్వామి అన్నారు.

– పట్టణంలోని శ్రీ శివలింగేశ్వర ఆలయంలో వీరశైవ లింగాయత్ – లింగబలిజ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తున్నారు. ఉదయం 9:గంటలకు బసవేశ్వర చిత్రపటానికి పూజలు, ఆలయంలో స్వామివారికి అభిషేకం, అర్చన, పుష్పాలంకరణ, హారతి తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఆవుటి రవికుమార్ తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

– అదేవిధంగా అక్షయ తృతీయను పురస్కరించుకుని సరాఫ్‌బజార్‌లో బంగారు, వెండి వర్తకులు సైతం వివిధ డిజైన్లతో ఆభరణాలు సిద్ధం చేశారు.

కృష్ణా: మండలంలోని ఐనాపూర్, గుర్జాల్ గ్రామాల్లో శుక్రవారం బసవేశ్వరస్వామి జయంతి నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఉదయం ఆలయాల్లో రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, మహా మంగళహారతితోపాటు అగ్నిగుండం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సాయంత్రం రథోత్సవం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నేరడగం పీఠాధిపతి శ్రీ పంచమ సిద్ధలింగ మహాస్వాములు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు అవసరమైన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తిచేసినట్లు ఐనాపూర్ గ్రామస్తులు తెలిపారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనాలని ఐనాపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ఆహ్వాన పత్రికను అందించినట్లు వారు తెలిపారు. శరణబస్వ, నర్సింహారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బస్వరాజ్‌గౌడ పాల్గొన్నారు.

మాగనూర్: బసవేశ్వర జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని వర్క్యూర్ క్రాస్‌రోడ్డు వద్ద జయంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వీరశైవలింగ సంఘం అధ్యక్షుడు గురుప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, శ్రీ పంచమ సిద్ధ లింగమహాస్వాములు హాజరవుతారని తెలిపారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి



వద్వాట్‌లో ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ రాజేశ్వరి

మాగనూర్: ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో నీడ, నీరు, వైద్య సౌకర్యాలు కల్పించాలని డీఆర్‌డీఓ రాజేశ్వరి సూచించారు. గురువారం ఆమె మండలంలో వద్వాట్ గ్రామంలో ఆకస్మికంగా పర్యటించారు. అక్కడ జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించారు. కూలీలతో మాట్లాడుతూ.. రోజుకి రూ. 300 కూలీ పడే విధంగా పనిచేయాలని కచ్చితంగా పూర్తిచేసుకుని, వంద రోజులకు రూ.30 వేలు తీసుకోవాలని అన్నారు. కూలీలు కొలతల వారీగా పనిచేయాలని తెలియజేశారు. అనంతరం నర్సరీ, బృహపతెల ప్రకృతి వనాలను పరిశీలించారు. నర్సరిలోని మొక్కలను హరితహారం ప్రారంభ దశ వరకు మొక్కలు నాటడానికి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అక్కడ నుంచి ఎంపీడీవో కార్యాలయానికి చేరుకొని ఉమ్మడి కృష్ణ, మాగనూర్ మండలాలకు సంబంధించిన ప్రగతిపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఉపాధిహామీ పనులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ జైపాల్‌రెడ్డి, ఇంచార్జీ ఏపీవో హర్షవర్ధన్, ఉమ్మడి మండలాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరికలు



మక్తల్‌మండలం లింగంపల్లిలో పార్టీలో చేరినవారితో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను త్వరలో అమలు చేస్తుందని.. చెప్పేదే పార్టీ చెబుతుందని, శుక్రవారం మక్తల్‌లో నిర్వహించే జనజాతర సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరవుతారని, విజయవంతం చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మక్తల్‌లో యల్లమ్మ కుంటలో 3 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి సభ నిర్వహించనున్నట్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు. అలాగే మండలంలోని లింగంపల్లి గ్రామ ఎంపీటీసీ శ్రీలతభర్త సీతారామరావు, మాజీ సర్పంచ్ సుజాత తన అనచరులతో బీఆర్ఎస్ నుంచి కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి సమక్షంలో చేరారు. అలాగే మండలంలోని గుడిగండ్ల, జక్లేర్ తదితర గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని మాట్లాడారు.. కాంగ్రెస్ పార్టీగెలుపు కోసం అందరు కలిసి కట్టుగా పనిచేయాలని ఎంపీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయా కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, బీకేఆర్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి, విష్ణువర్ధర్‌రెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ దేవరి మల్లప్ప, మాజీ ఎంపీపీలు చంద్రకాంత్‌గౌడ్, గడ్డంపల్లి హన్మంతు, ఆంజనేయులుగౌడ్, ప్రకాష్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, పాల్గొన్నారు.

కోస్గి: మండల పరిధిలోని బిజ్జారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కృష్ణ, అనంతయ్య, భీమప్ప పలువురు కార్యకర్తలతో కలిసి గురువారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కొడంగల్‌లోని ఆయన నివాసంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి పార్టీలో చేర్చుకున్నారు. కార్యక్రమంలో నాయకులు అన్న కిష్టప్ప, బిజ్జారం విద్యా సాగర్ పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని గుడెబల్లూర్ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ గజ్జి ఆంజనేయులు తన అనుచరులతో దాదాపు 200మందితో గురువారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజప్పగౌడ, కృష్ణామూర్తి, గుండప్ప, వీరేంద్రపాటిల్, విజయగౌడ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మాగనూర్: మండలంలోని ఉజ్జెల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి దాదాపు 25 మందికి నాయకులు గురువారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో చేరారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



జడ్చర్ల టౌన్: పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి మున్సిపాలిటి పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను కమిషనర్ రాజయ్య, ఏఈ భాస్కర్, శానిటేషన్ ఇన్‌చార్జి నాగేష్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, నీటి వసతి, శానిటేషన్‌ల ఏర్పాట్ల గురించి సిబ్బందికి సూచనలు చేశారు. ఎన్నికల ముందురోజున పోలింగ్ అధికారులు, సిబ్బంది చేరుకోనున్నారని, వారికి తగిన వసతులు కల్పించాలన్నారు. అలాగే ఎన్నిక రోజున వచ్చే ఓటర్లకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.

బాలానగర్: మండల పరిధిలోని చిన్నరేవల్లిలో ఏర్పాటు చేసే పోలింగ్ కేంద్రాన్ని ఎలక్షన్ సెక్టర్ అధికారి అనిల్‌సాగర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు.

ఎర్రగుంట చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక కుర్వినిశెట్టి కాలనీ (28వ వార్డు) పరిధిలోని ఎర్రగుంట చెరువును గురువారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడి ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఈ చెరువును శుద్ధి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం సమీపంలో నివాసం ఉంటున్న ఇళ్ల వారికి దుర్గంధం వెదజల్లుతోందన్నారు. దీనివల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శాంతన్నయాదవ్, అరుణ్‌కుమార్, బుద్దారం సుధాకర్ రెడ్డి, జి.రఘు, పి.చిన్న, నక్కా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ మద్దతు లభించాలని గుడిగంట

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని స్థానిక మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్ కుమార్‌గౌడ్ కోరారు. గురువారం ఉదయం టీచర్స్‌కాలనీలోని రామాలయం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గుడిగంట కార్యక్రమం చేపట్టారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ షబ్బీర్‌అహ్మద్, కౌన్సిలర్ పుల్లా నీరజ, కాంగ్రెస్ నాయకులు విఠల్‌రెడ్డి, రామకృష్ణ, కిషన్‌నాయక్, రవిప్రకాష్, అంజద్, అవేజ్, వజీద్, ముక్తార్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ నాయకత్వాన్ని మరోసారి బలపర్చాలి



బహిరంగ సభ వేదిక ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

నారాయణపేట: దేశం కోసం ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వాన్ని మరోమారు బలపర్చాలని, ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపేటకు శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రధాని నరేంద్రమోదీ రానున్నారని బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లను గురువారం సాయంత్రం ఆమె పరిశీలించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. దేశ ప్రధానిగా నరేంద్రమోదీ మొదటి సారిగా నారాయణపేటకు రానున్నారని, నారాయణపేట, కొడంగల్, మక్తల్, షాద్‌నగర్, మహబూబ్‌నగర్, దేవరకద్ర, జడ్చర్ల నియోజకవర్గాల నుంచి సైతం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, మోదీ అభిమానులు భారీ ఎత్తున తరలిరానున్నారని అన్నారు. ఈ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్టీ శ్రేణులు చూసుకుంటున్నారన్నారు. ఆమెతో పాటు బీజేపీ రాష్ట్ర నేత నాగూరావు నామాజీ, రతంగ్‌పాండురెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు పగడాకుల శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామయ్యగౌడ్, మాజీ వైస్ చైర్మన్ నందునామాజీ, సత్యయాదవ్, వెంకటయ్య ఉన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం

నారాయణపేట: దేశ అభివృద్ధి, రక్షణ బీజేపీ సాధ్యమని...పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కే.అరుణను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర నేత నాగురావు నామాజీ ఓటర్లను కోరారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని 17వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ దేశ హితం కోసమే పనిచేస్తూ ప్రపంచ దేశాల్లో భారత్‌ను వాటి సరసన నిలబెట్టారన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయన్నారు. దశాబ్ది సంవత్సరాలుగా పరిష్కారం కానీ సమస్యలను ప్రధాని నరేంద్రమోదీ పరిష్కరించారన్నారు. శ్రీరాముడి దివ్యమైన మందిరం నిర్మించి ధర్మాన్ని కాపాడారని, బీజేపీకి 400లకు పైగా సీట్లు గెలిపించి మనమంతా శ్రీ రాముడిని దర్శించుకుని తరిద్దామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసి అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి రైతులను మోసం చేసిందన్నారు. కానీ నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసే అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రైతులకు లేనిపోని ఆశలు చూపి అడియాశలు చేసిన కాంగ్రెస్ కు ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ , నాయకులు అంబాదాస్ , ఉమాకాంత్ ,చేతన్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



పేటలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే



పెద్దజట్రంలో..



మరికల్‌లో ..

నారాయణపేట: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన రోడ్డు షోలో మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి గురువారం విస్తృత ప్రచారం చేశారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటువేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు విజయ్‌సాగర్, ప్రతాప్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్దూరు: కాంగ్రెస్ పార్టీ అధికారంలోని వచ్చిన కొద్దికాలంలో ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్యే పోటీ ఉందని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మద్దూరులో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్‌ను ఆదరిస్తారని గుర్తుచేశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు గోపాల్, మాజీ ఏఎంసీ చైర్మన్ వీరారెడ్డి, పార్టీ నాయకులు శివకుమార్, బుగ్గప్ప, నర్సింహా, జనార్ధన్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా: పేదలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ముడుమాల్‌లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి కూలీలతో మాట్లాడారు.. కార్యక్రమంలో నాయకులు అశోక్‌గౌడ్, రాఘవేంద్ర, నాగిరెడ్డి పాల్గొన్నారు.

మరికల్: మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం చేశారు. ఎంపీ మన్నే శ్రీనివాస్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో తిరుపతయ్య, కృష్ణారెడ్డి, హన్మిరెడ్డి, బసంత్, రామస్వామి, జగదీశ్, శేఖర్ పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని ఊట్కూరు, పెద్దజట్రం, మల్లెపల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి వెళ్లి కేసీఆర్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిలుగౌడ్, వడ్లమోనప్ప, రాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఎన్నికలయ్యాక బీజేపీ, బీఆర్ఎస్ కనిపించవు

అడ్డాకుల/దేవరకద్ర: పార్లమెంట్ ఎన్నికలయ్యాక గ్రామాల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కనిపించవని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మూసాపేట మండలం స్ఫూర్తితండా, చక్రాపూర్, కనకాపూర్, తిమ్మాపూర్, అచ్చాయపల్లి, జానంపేట, నిజాలాపూర్, మూసాపేట, సంకలమద్ది, తుంకినీపూర్, వేముల గ్రామాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా పని చేసినందుకు ప్రజలు వారిని అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించారని గుర్తు చేశారు. ఎంపీగా వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మండలాధ్యక్షుడు శెట్టిశేఖర్, రామన్‌గౌడ్, బాలనర్సిములు, బగ్గి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్ని గ్యారంటీలు అమలు చేస్తాం



మక్తల్‌లో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ సరిత



కోస్గిలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మక్తల్: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్నివర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందని గద్వాల జెడ్పీ చైర్‌పర్సన్ సరిత అన్నారు. గురువారం మండలంలోని కర్ని, ముస్లాయిపల్లి, పంచదేవ్‌పాడు, పారేవుల గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి తరపున ప్రచారంలో పాల్గొని ఆమె మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వం గొల్లకుర్వల సంక్షేమం కోసం కృషి చేసేందుకు కట్టుబడి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి చైర్మన్ రవికుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో అన్నింటిని ఎన్నికల కోడ్ అనంతరం అమలు చేస్తుందని టీపీసీసీ ఓడీసీ విభాగం చైర్మన్, నియోజక వర్గ ఎన్నికల కో ఆర్డినేటర్ వినయ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో వివిధ అభివృద్ధి పనులు చేసుకోవచ్చని హస్తం గుర్తుకు ఓటేసి మన ఎంపీ అభ్యర్థిని గెలిపిస్తే కేంద్రంలో రాహుల్‌గాంధీ ప్రధాని అవుతారని ప్రజలకు కోరారు. అలాగే మండలంలోని మద్దెల్‌బీడ్‌లో బతుకమ్మ సినిమా హీరో విజయ్ భాస్కర్‌రెడ్డి గురువారం కాంగ్రెస్ తరపున ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఈదప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, శరణ్‌నాయక్, ఖాజా, రఘు, వెంకట్రామరెడ్డి, అంజప్ప, వెంకటప్ప, అశోక్, శరణప్ప, శ్రీనివాస్, కృష్ణయ్య, నారాయణరెడ్డి, వెంకటప్ప, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మరికల్: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి గెలుపుకోసం కష్టపడి పనిచేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జి కుంభం శివకుమార్‌రెడ్డి అన్నారు. అనంతరం వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ చేరిన వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల అధ్యక్షుడు వీరన్న, సూర్యమోహన్, కృష్ణయ్య, హరీష్, చెన్నయ్య, రామకృష్ణ, శివ పాల్గొన్నారు.

కోస్గి: పాలమూరు ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని గురువారం మున్సిపల్ పరిధిలోని కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు వారు ఇంటింటి తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్, కౌన్సిలర్ మంజుల, నాయకులు సలీం, వెంకటేష్, రామకృష్ణ ఉన్నారు.

ఊట్కూరు: మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సూర్యప్రకాష్‌రెడ్డి, దుర్గ శ్రీనివాస్, శివరామారాజు, వీరరాఘవరెడ్డి, మహేష్‌రెడ్డి, కనకప్ప తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డిని గెలిపించాలని గురువారం కాంగ్రెస్ నాయకులు మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేస్తూ ఓటర్లను అభ్యర్థించారు.

దేశంలో అవినీతి రహిత పాలన



కాన్‌కుర్తి ప్రచారంలో బీజేపీ మహిళ మోర్చా అధ్యక్షురాలు



మక్తల్‌లో పార్టీలో చేరిన వారితో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య



మరికల్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

దామరగిద్ద: దేశంలో అవినీతి రహిత పాలన అందిస్తూ దేశ ప్రజల హృదయాలను చూరగొన్న నరేంద్రమోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమని జిల్లా మహిళమోర్చా అధ్యక్షురాలు లక్ష్మిశ్యాంసుందర్ అన్నారు. గురువారం మండల అధ్యక్షుడు సత్యనారాయణ సమక్షంలో మండలంలోని కాన్‌కుర్తిలో బీజేపీ అభ్యర్థి అరుణను గెలిపించాలని, కమలం గుర్తుకు ఓటేసి మోదీ రుణం తీర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో సుజాత, నర్సమ్మ, సూర్యకళ, స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

మాగనూర్: అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే. అరుణను గెలిపించాలని మండల అధ్యక్షుడు నారాయణ తెలిపారు. కార్యక్రమంలోఆయాగ్రామాల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

మరికల్: పాలమూరు జిల్లా అభివృద్ధి కోసం బీజేపీ అభ్యర్థి డీకే అరుణను గెలిపించాలని పార్టీ జిల్లా నాయకులు రాజేష్, వెంకటేష్, మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం వారు ఇంటింటికీ తికిగి బీజేపీకి ఓటు వేయాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో వేణు, నరేష్‌గౌడ్, రమేష్, రాము, రామేశ్వర్‌రెడ్డి, వీరరాఘవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కృష్ణా: మండల కేంద్రంతోపాటు గుడెబల్లూర్‌లో గురువారం బీజేపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. ప్రజలు దేశాభివృద్ధికి కృషి చేస్తున్నా నరేంద్ర మోదీకి ఓటువేసి గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు,మజ్జిగ సురేష్, ఎంపీటీసీ సభ్యుడు కొంకల్ వెంకటేష్, చిన్న, మహాదేవ్ పాల్గొన్నారు.

ఊట్కూరు: బీజేపీ అభ్యర్థి డీకే. అరుణ గెలుపునకు కృషి చేద్దామని ఎంపీటీసీ హన్మంతు కోరారు. గురువారం మండలంలోని ఊట్కూరు, కొల్లూరు, పులిమామిడి తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. విజయన్‌గౌడ్, మహావీర్, మహేందర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, మల్‌రెడ్డి పాల్గొన్నారు.

ధన్వాడ: బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే. అరుణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గురువారం మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో బీజేపీ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో భాస్కర్, చంద్రకళ, లలిత, ఇందిరమ్మ, అనిత, నసూయ, భారతమ్మ, జ్యోతి, తిరుపతమ్మ, గోవింద్, నారాయణ, వెంకటేష్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక..

మక్తల్: మండలంలోని సామాన్‌పల్లిలో పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య సమక్షంలో గురువారం బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బీజేపీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మెట్ల చెన్నప్ప, బీమన్నగౌడ్, బస్వరాజ్, భాస్కర్, తిప్పన్న, మహదేవప్ప, మోహన్‌రావు, రాజోలి రమేష్ ఉన్నారు. అనంతరం వారు పాలమూరు ఎంపీ అభ్యర్థి డీకే. అరుణ గెలుపుకోసం కృషి చేస్తామన్నారు. నియోజకవర్గ కన్వీనర్ కర్నిస్వామి, బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ వెంకట్‌రాములు, సత్యశ్రీనివాసులు, నర్సింహులు, తిరుపతయ్య, కురుమయ్య పాల్గొన్నారు.